# టెన్త్ లో మండల టాపర్ కి ప్రోత్సాహక బహుమతి

**ఇలాంటి బహుమతులు మరెన్నో సాధించాలి**

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి**



**కాశినాయన,జూలై02.అక్షరటైమ్స్:-** కాశినాయన మండలంలోని వరికుంట్ల కస్తూర్బా పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మండలంలోని టాపర్ గా నిలిచిన విద్యార్థిని పాలూరి పవిత్ర కు గురువారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి 10,116/-ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశి నాయన మండల విద్యాశాఖ అధికారిని నిర్మల మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి లు మాట్లాడుతూ విద్య అనేది మనిషికి నిజమైన ఆభరణము కష్టపడి చదివితే కృషితో చదివితే విద్య ఉన్నత స్థానానికి తీసుకు వెళుతుంది అని అంతేకాకుండా ఇలాంటి బహుమతులు మరెన్నో సాధించి జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థాయి అధికారాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు అంతే కాకుండా మన ప్రక్కన ఉన్నవాళ్లు కూడా బాగుండాలని వారు కూడా చదువుకునే విధంగా చేయాలని పదిమందికి సాయం చేసే గుణంతో చదువుకోవాలన్నారు అంతేకాకుండా మండల టాపర్ పవిత్రను అభినందించారు పవిత్రను చూసి మిగిలిన పిల్లలు కూడా బాగా చదవాలన్నారు మీకు కూడా ఇలాంటి బహుమతులు ఎన్నో వస్తాయని చెప్పారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం పరిమళ జ్యోతి కే సొంతమని ఎంఈఓ నిర్మల అభినందించారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ పాలెం మెర్సి రాణి, ఉపాధ్యాయునిలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**బద్వేల్,జూలై02.అక్షర టైమ్స్:-** బద్వేల్ టౌన్ ఆంజనేయ నగర్, కొండారెడ్డి వీధికి చెందిన దేవసాని విజయమ్మ,దేవసాని వెంకటరామిరెడ్డి ల ఏకైక పుత్రుడు వెంకట సురేష్ రెడ్డితో, బి.కోడూరు మండలం ఐత్రంపేట గ్రామానికి చెందిన సిద్దు వెంకట లక్షుమ్మ, సిద్దు నారాయణరెడ్డి ల ఏకైక పుత్రిక విజేత వివాహ మహోత్సవానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలు,సిరిసంపదలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోలిరెడ్డి,గోపవరం మండల కన్వీనర్ రవిచంద్ర రెడ్డి,డీసీ వెంకటసుబ్బారెడ్డి,రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్,జూలై02.అక్షర టైమ్స్:-** బద్వేల్ టౌన్ నెల్లూరు రోడ్డు లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన కలసపాడు మండలం పిడుగు పల్లె గ్రామ వాస్తవ్యులు ముత్తుముల సుబ్బరత్తమ్మ జనార్ధన్ రెడ్డి జ్యేష్ట పుత్రిక భవాని,విష్ణువర్ధన్ రెడ్డిల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఎప్పుడు సంతోషంగా ఉండాలని ఆశీర్వదించిన బద్వేలు మాజీ శాసనసభ్యురాలు కే. విజయమ్మ ఈ కార్యక్రమంలో ఏపీ రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు మరియు మండల నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో శ్రావణమాసం ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతి

**జర్మన్ షెడ్ ఏర్పాటు, సులభ్ వర్కర్ల నియామకానికి వినతిపత్రం అందజేత**





**చక్రాయపేట,జూలై02.అక్షర టైమ్స్:-** ప్రొద్దుటూరు నియోజకవర్గం, రాజుపాలెం మండలం, వెల్నాల సంజీవరాయుడు స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గురువారం గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సి. విశ్వనాథ్, దేవస్థాన పాలక మండలి చైర్మన్ వెంకటస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామిలు కలిసి వినతిపత్రం అందజేశారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి ఆదేశాల మేరకు శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గండి క్షేత్రంలో జర్మన్ షెడ్ ఏర్పాటు, సులభ్ వర్కర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## విబి జి రాంజీ జీ పథకం ప్రారంభం సందర్భంగా పోరుమామిళ్ల శ్రీ శక్తి భవనంలో బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, నాగేంద్ర సమావేశం





**పోరుమామిళ్ల,జూలై02.అక్షర టైమ్స్:-** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విప్లవాత్మక మైన పథకం వి బి జి రామ్ జి.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (MGNREGA) రద్దు చేసి దాని స్థానంలో వీబి -జీ రామ్ జీ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది.వి బి జి రాంజీ అంటే (వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ ((గ్రామీణ్)) అని అంటారు.ఈ కొత్త పథకం ద్వారా కలిగే కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలు పని దినాల పెంపు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కల్పించే పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారు.రోజువారీ వేతనం రోజువారీ కనీస వేతనం కూడా పెంచడం జరుగుతుంది.ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధే మా ప్రధాన లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని వి.బి.జి రాంజీ తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడానికి చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ యార్డ్ చైర్మన్ పేర్కొన్నారు.అభివృద్ధి కార్యక్రమాలు, యువత ఉపాధి అవకాశాలు, సామాజిక సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.ప్రజల సహకారంతో మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. అధికారులు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## నేడు జనసేన పార్టీ పదవుల దరఖాస్తుల నమోదు

**కడప హరిత హోటల్‌లో ప్రత్యేక కార్యక్రమం**

**నిర్మాణ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్**



**వేంపల్లె,జూలై02.అక్షర టైమ్స్:-** పులివెందుల నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పార్టీ పదవుల కోసం దరఖాస్తులు నమోదు చేసుకునేందుకు నేడు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కడప హరిత హోటల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడప పార్లమెంట్ జనసేన పార్టీ నిర్మాణ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ తెలిపారు. జనసేన పార్టీలో వివిధ పదవులకు ఆసక్తి ఉన్న నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తుతో పాటు జనసేన పార్టీ ఐడీ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. సంబంధిత వారందరూ నిర్ణీత సమయంలో హాజరై తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని దాసరి రవిశంకర్ విజ్ఞప్తి చేశారు.

## వైయస్సార్ విగ్రహమును ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలన్న ర్యాలీ లో పాల్గొన్న రెడ్యం వెంకట సుబ్బారెడ్డి





**జమ్మలమడుగు,జూలై02.అక్షర టైమ్స్:-** జమ్మలమడుగు రూరల్ దేవగుడి గ్రామంలో అర్ధరాత్రి సమయంలో ఎంఎల్ఏ ఆదినారాయణ రెడ్డి, అబ్బాయ్ భూపేష్ రెడ్డి ఆదేశానుసారం కూటమి నాయకులు మహానేత డా. వైస్సార్ విగ్రహాన్ని మూడు ముక్కలుగా ధ్వశీసం చెయడం జరిగినది.ఈ సందర్బంగా ఎంపీ అవినాష్ రెడ్డి ,ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులశీదరి సమక్షంలో నిరసన ర్యాలీ కార్యక్రమం చేయటం జరిగినది.ర్యాలీ కార్యక్రమములో జోహార్ వైస్సార్ అంటూ.. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ జమ్మలమడుగు పట్టణ పోలీస్ స్టేషన్ కీ చేరుకొని వైస్సార్ విగ్రహాన్ని ధ్వశీసం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని కోరిన ఎంపీ, ఎంఎల్సి,ఎమ్మెల్యే,జిల్లా మాజి ఎమ్మెల్యే లు మరియు జిల్లా నాయకులు. ఈ కార్యక్రమములో ప్రొద్దటూరు మాజి ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి , బద్వేల్ ఎమ్మెల్యే డా "సుధా , మాజి మంత్రి అంజాద్ బాషా, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి , నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహ రెడ్డి మరియు ఎస్ఈసీ మెంబెర్ గిరిధర్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమములో వైస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# శాశ్వత వసతులు, ఉపాధి కల్పనే విబిజీ రామ్ జీ లక్ష్యం

**లైవ్ టెలికాస్ట్‌లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

**టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి**



**వేంపల్లె,జూలై02.అక్షర టైమ్స్:-** గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత మౌలిక వసతుల కల్పనతో పాటు ఉపాధి అవకాశాలను పెంచడమే విబిజీ రామ్ జీ పథకం ప్రధాన లక్ష్యమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. గురువారం తిరుపతి జిల్లా, రైల్వేకోడూరు మండలం ముక్కవారిపల్లి గ్రామంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సంయుక్తంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో కార్యక్రమం లైవ్ టెలికాస్ట్‌ను ఏర్పాటు చేయగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు వీక్షించారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో అమలవుతున్న విబిజీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. ఉపాధి హామీ పనిదినాలను 125 రోజులకు పెంచడం కూలీలకు మరింత ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీడీఓ వెంకటసుబ్బయ్య, ఎంపీడీవో కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, ఏపీఓ పార్వతి, ఏపీఎం వెంకటేశ్వరరావు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ విద్యాసంస్థలు: పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ**

**నంద్యాల,జులై02.అక్షర టైమ్స్:-** గురువారం నాడు రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయంలోకంట్రోలింగ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (COE) సైమన్ విక్టర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు.కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటి జేఈఈ మెయిన్స్ ,నీట్ పుస్తకాల పేర్లతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే ఇంటర్మీడియట్ అధికారులు గుర్తింపు రద్దు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అక్రమంగా పుస్తకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన గుర్తింపు రద్దు చేయాలని రాణుఖ రాష్ట్ర అధ్యక్షులు రఫీ ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా రఫీ,కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు.కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ,నీట్ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ కళాశాలలో అరకొరా వసతులతో విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. మరికొన్ని విద్యాసంస్థలు ఒకచోట పర్మిషన్ తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా వేరే ప్రాంతాల్లో బ్రాంచ్‌లు నడుపుతున్నాయని ధ్వజమెత్తారు.లక్షల్లో ఫీజుల వసూలు.. ఇరుకు గదుల్లో పాఠాలు:బోర్డు నిబంధనల్లో ఎక్కడా లేకున్నా.. ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ పేరిట సంవత్సరానికి రూ. లక్షకు పైగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వసతులు లేని ఇరుకు గదుల్లో విద్యార్థులను కూర్చోబెట్టి తరగతులు, హాస్టళ్లు నిర్వహిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఇలాంటి గుర్తింపు లేని విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ విద్యాసంస్థల చేతుల్లో పెట్టే విధానాలను రాణుఖ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తారని వారు హెచ్చరించింది.. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు, రాష్ట్ర మావో , వేణు పి డి ఎస్ యు నాయకులు నవీన్, రూపా శంకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## అంతఃకరణ శుద్ధితో మానవత సేవలు అందించాలి

**మాజీ రాజ్యసభ సభ్యుడు డా" నర్రెడ్డి తులసిరెడ్డి**

**మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**



**వేంపల్లె,జూలై02.అక్షర టైమ్స్:-** స్వచ్ఛమైన హృదయంతో, ఎలాంటి స్వార్థం లేకుండా అంతఃకరణ శుద్ధితో మానవత సేవలు అందించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు డా" నర్రెడ్డి తులసిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వేంపల్లె శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానవత నూతన అధ్యక్షుడిగా పోలూరు సుభాష్ ప్రమాణ స్వీకారం చేయగా, కార్యవర్గ సభ్యులు, అనుబంధ సభ్యులతో కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ తోటివారి కష్టాలను అర్థం చేసుకుని ప్రేమతో సహాయం చేయడం ద్వారా మనశ్శాంతి లభిస్తుందని అన్నారు. సమాజంలో నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి అండగా నిలిచి, వారికి మనోధైర్యం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అంకితభావంతో మానవత సేవలను విస్తృతం చేసి ఉత్తమ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సెంట్రల్ కమిటీ వేంపల్లె శాఖ చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, సహాయ చైర్మన్ రంగారెడ్డి, కన్వీనర్ డా. యోగీశ్వర్ బాబు, డైరెక్టర్లు, అడ్వైజరీ బోర్డు సభ్యులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సినీనటుడు ఘట్టమనేని జయకృష్ణ ను కలిసిన నరసరావుపేట సూపర్ స్టార్ కృష్ణ అభిమానులు




**నరసరావుపేట,జూలై02.అక్షర టైమ్స్:-** దివంగత సూపర్ స్టార్ కృష్ణ మనవడు రమేష్ బాబు కుమారుడు ఘట్టమనేని జయకృష్ణ హీరో గా నటిస్తున్న మొదటి చిత్రం " శ్రీనివాస మంగాపురం" జూలై 30 వ తేదీన విడుదల సందర్భంగా "హైదరాబాద్" లోని సారథి స్టూడియోస్ లో ఘట్టమనేని అభిమానుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హీరో జయకృష్ణ పాల్గొని తను నటించిన" శ్రీనివాస మంగాపురం" చిత్రాన్ని ఆదరించి, విజయవంతం చేయాలని అభిమానులను కోరారు. అలాగే ముందు ముందు మరిన్ని మంచి చిత్రాలలో నటించుటకు అవకాశం మరియు మీ సహాయ సహకారాలు అవసరమని తెలియజేశారు. ఈ సందర్భంగా తన తాతయ్య గారైన సూపర్ స్టార్ కృష్ణ ని తన తండ్రి రమేష్ బాబు ను గుర్తు చేసుకున్నారు. తన బాబాయ్ యూనివర్సల్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రోత్సహం, ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఘట్టమనేని అభిమానుల ఆత్మీయ సమావేశం"లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ రాష్ట్ర హీరో కృష్ణ సీనియర్ అభిమాన సంఘశీ నాయకులు జితేంద్రకుమార్, రాంబాబు, ఖాదర్ గోరి మరియు నరసరావుపేట కృష్ణ మహేష్ బాబు అభిమానుల సంఘం పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు, అబ్దుల్ సలాం , పర్వేజ్ చిష్తి , కొండలరావు, వెంకటరావు, కోటేశ్వరరావు, ఫోటో గ్రాఫర్ చిన్ని కృష్ణ, నబీబాజీ తదితరులు పాల్గొన్నారు

# స్టీల్ ప్లాంట్ కు వైయస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్



**కడప,జూలై02.అక్షర టైమ్స్:-** కడప స్టీల్ ప్లాంట్ కు వై.యస్ . రాజశేఖర్ రెడ్డి స్టీల్ ప్లాంట్ గా నామకరణం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. మహా నేత, అపర భగీరథుడు, ప్రజల మనిషి గా వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై నెల 8వ తేదీన దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకుని వెంటనే కడప స్టీల్ ప్లాంట్ కు ఆయన పేరును పెట్టాలని పునరుద్ఘాటించారు. కడప ఉక్కు పరిశ్రమ వై.యస్. రాజశేఖర్ రెడ్డి చిరకాల స్వప్నంగా ఆయన తెలిపారు. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఉక్కు ఫ్యాక్టరీ అటకెక్కింద న్నారు. ప్రైవేటు, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నందున వై.యస్. రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసమేనన్నారు. జిందాల్ కంపెనీ పరిశ్రమను ఆరంభిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం గండికోట జలాశయం నుండి రెండు టీఎంసీల నీటి సౌకర్యం, 11 వందల ఎకరాల భూమి, ఉచిత అనుమతులు, అన్ని వసతులు, సదుపాయాలు ఉచితంగా, సముచితంగా కల్పిస్తున్నందున వై.యస్. రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడం సబబుగా ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆ మేరకు చర్యలు చేపట్టాలని కోరారు. కూటమి ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి పేరును నామకరణం చేయని పక్షంలో కూటమి ప్రభుత్వానికి ప్రజాగ్రహం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.యస్. షర్మిల రెడ్డి నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాహుల్ గాంధీ సారథ్యంలో అధికారం చేపట్టిన వెంటనే సదరు స్టీల్ ప్లాంట్ స్థాయిని పెంచి, వై.యస్. పేరును పెడతామని స్పష్టం చేశారు . జూలై నెల మూడవ తేదీన కడప జిల్లా జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సున్నపురాళ్లపల్లెలో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు వస్తున్నారన్నారు. 16 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ ను జిందాల్ కంపెనీ స్టీల్ ప్లాంట్ నిర్మాణం పనులు ఆరంభిస్తుందన్నారు. ప్రణాళిక ప్రకారం గా స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తయితే, 2028 వ సంవత్సరం నాటికి కడప స్టీల్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి ప్రారంభమవుతుందని లక్ష్యంగా నిర్ణయించారన్నారు. సుమారు 11 వందల ఎకరాలలో మొదటి దశ కింద దాదాపుగా 4,500 కోట్ల రూపాయల వ్యయంతో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తున్నారన్నారు. ఆ రెండో దశ కింద 11,850 కోట్ల రూపాయలతో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను పూర్తి చేస్తారన్నారు. ఈ పరిశ్రమ లో వందల మంది యువతకు ఉపాధి కల్పిస్తారని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అయితే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింద న్నారు. రెండేళ్ల కాలంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతాయన్న నమ్మకం ప్రభుత్వంపై లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో సంకల్పించిన ఈ కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో మరెన్నో రాజకీయ ఒడిదుడుకులు ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే కాలాతీతమైందని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం పై దృష్టి సారించడం లేదన్నారు. కేవలం 2029 వ సంవత్సరం ఎన్నికలకు వెళ్లే ముందు కడప స్టీల్ ప్లాంటును ప్రారంభించినట్లు ప్రచారం చేసుకునే ప్రయత్నం గా కనిపిస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ను గమనిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలుసుకోవాలన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ విద్యాసంస్థలు: పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ






**నంద్యాల,జులై02.అక్షర టైమ్స్:-** గురువారం నాడు రాష్ట్ర రాజధాని అమరావతి లోని ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయంలోకంట్రోలింగ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (జూజు) సైమన్ విక్టర్‌కి వినతిపత్రాన్ని అందజేశారు.కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటి జేఈఈ మెయిన్స్ ,నీట్ పుస్తకాల పేర్లతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, తక్షణమే ఇంటర్మీడియట్ అధికారులు గుర్తింపు రద్దు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అక్రమంగా పుస్తకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన గుర్తింపు రద్దు చేయాలని ్రాణూఖ రాష్ట్ర అధ్యక్షులు రఫీ ,పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా రఫీ,కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విధంగా పుస్తకాల వ్యాపారం చేయకూడదని ఉన్నప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు వేల రూపాయలకు అమ్ముతున్నారని మండిపడ్డారు.కార్పొరేట్,ప్రైవేట్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ,నీట్ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ కళాశాలలో అరకొరా వసతులతో విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. మరికొన్ని విద్యాసంస్థలు ఒకచోట పర్మిషన్ తీసుకుని, నిబంధనలకు విరుద్ధంగా వేరే ప్రాంతాల్లో బ్రాంచ్‌లు నడుపుతున్నాయని ధ్వజమెత్తారు.లక్షల్లో ఫీజుల వసూలు.. ఇరుకు గదుల్లో పాఠాలు:బోర్డు నిబంధనల్లో ఎక్కడా లేకున్నా.. ఐఐటీ, జేఈఈ, నీట్ కోచింగ్ పేరిట సంవత్సరానికి రూ. లక్షకు పైగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస వసతులు లేని ఇరుకు గదుల్లో విద్యార్థులను కూర్చోబెట్టి తరగతులు, హాస్టళ్లు నిర్వహిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఇలాంటి గుర్తింపు లేని విద్యాసంస్థలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ విద్యాసంస్థల చేతుల్లో పెట్టే విధానాలను ్రాణూఖ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తారని వారు హెచ్చరించింది.. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు, రాష్ట్ర మావో , వేణు పి డి ఎస్ యు నాయకులు నవీన్, రూపా శంకర్ మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు గాలం.. హెచ్1బీ తరహాలో కే వీసా ప్రకటించిన చైనా ప్రభుత్వం

### హెచ్1బీ వీసాపై అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షించేందుకు

### ఇతర దేశాల యత్నాలు

### నిపుణులకు వీసా ఫీజుల రద్దుకు బ్రిటన్ సర్కారు యోచన




విదేశీ ప్రతిభావంతులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఫీజును అనూహ్యంగా లక్ష డాలర్లకు పెంచి ప్రతిభావంతులైన ఉద్యోగుల రాకకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రేక్ వేసిన వేళ.. అలాంటి ప్రతిభావంతులను ఒడిసిపట్టడానికి ఇతర దేశాలు సన్నద్ధమవుతున్నాయి. నిపుణులను తమ దేశానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. అమెరికా హెచ్1బీ తరహాలో చైనా కే వీసాను ప్రకటించింది. బ్రిటన్ కూడా ప్రతిభావంతులకు వీసా ఫీజును రద్దు చేయాలని నిర్ణయించింది. మరో భారత్ కూడా నిపుణులైన ప్రవాసీయులను తిరిగి స్వదేశానికి ఆహ్వానిస్తున్నది.

**కే-వీసా ప్రకటించిన చైనా**

తన ఇమిగ్రేషన్ రూల్స్‌లో చైనా స్టేట్ కౌన్సిల్ భారీ మార్పులు చేసి కొత్తగా కే-వీసాను ప్రకటించింది. సైన్స్, టెక్నాలజీ, ఇతర స్టెమ్ రంగాల్లోని యువ విదేశీ ప్రతిభావంతులను ఆకర్షించడమే లక్ష్యంగా దీనిని ప్రకటించింది. ఈ కే-వీసాను చాలా సులభంగా పొందవచ్చునని తెలిపింది. దీనికి స్థానిక కంపెనీల స్పాన్సర్ షిప్ అవసరం ఉండదు.

**నిపుణులకు బ్రిటన్ స్వాగతం**

మొన్నటి వరకు వలస ఉద్యోగులను ఎలా పంపాలా అని కిందామీద పడిన యూకే ప్రభుత్వం హఠాత్తుగా యూటర్న్ తీసుకుంది. నిపుణులను అందిపుచ్చుకోవడానికి బ్రిటన్ ముందడుగు వేస్తున్నది. విదేశీ నిపుణుల కోసం కొన్ని వీసా ఫీజులను రద్దు చేయాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ యోచిస్తున్నారని ఫైనాన్షియల్ టైమ్స్ వార్తా కథనాన్ని ప్రచురించింది. దేశ ఆర్థిక స్థాయిని పెంచే సైంటిస్టులు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే స్టార్మర్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ టాలెంట్ టాస్క్ ఫోర్స్' చురుకుగా పనిచేస్తున్నదని తెలిపింది. ప్రపంచంలోని టాప్ 5 యూనివర్సిటీల్లో చదివిన వారిని, వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మక బహుమతులను గెల్చుకున్న వారికి వీసా ఫీజును సున్నాకు తగ్గించాలని వీరు యోచిస్తున్నారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంచే ప్రయత్నంలో ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించే ఆలోచనలపై పనిచేస్తోందని, నెంబర్ 10 డౌన్‌టౌన్ స్ట్రీట్‌లో, ట్రెజరీ లోపల జరిగిన చర్చలపై వివరించిన వ్యక్తులను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. 'విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలి' విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలంటూ పీఎంవో కార్యాలయం ముఖ్య అధికారి డాక్టర్ పీకే మిశ్రా పిలుపునిచ్చారు. 'కెపాసిటీ బిల్డింగ్ కమిషన్'లో భాగంగా ప్రతిభావంతులైన ప్రవాస భారతీయులను భారత్‌కు తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు.

**హెచ్-1బీ ఫీజు పెంపు నుంచి డాక్టర్లకు మినహాయింపు?**

**వైట్ హౌస్ ప్రతినిధి అంచనా**

ట్రంప్ ప్రభుత్వం తాజాగా పెంచిన హెచ్-1బీ వీసా ఫీజు నుంచి డాక్టర్లకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు వైట్ హౌస్ సోమవారం వెల్లడించింది. గ్రామీణ అమెరికాలో ఇప్పటికే ఉన్న డాక్టర్ల కొరతను దృష్టిలో ఉంచుకుని దిగ్గజ వైద్య సంస్థలు వ్యక్తం చేసిన ఆందోళనను పురస్కరించుకుని ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్ హౌస్ అధికార ప్రతినిధి టేలర్ రోజెర్స్ బ్లూమ్‌బర్గ్ న్యూస్‌కి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవకులకు తీవ్ర కొరత ఉన్న కారణంగా దవాఖానలకు డాక్టర్ల నియామకాల కోసం హెచ్-1బీ ప్రోగ్రామ్ అత్యంత కీలకంగా మారింది. పెద్ద దవాఖానలు డాక్టర్లను, హెచ్-1బీ ప్రోగ్రామ్ ద్వారా స్పాన్సర్ చేస్తుంటాయి. తమ వైద్య శ్రామిక శక్తిలో అంతర్జాతీయ మెడికల్ గ్రాడ్యుయేట్లు కీలక భాగస్వాములని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబీ తెలిపారు. డాక్టర్ల కొరత ఉన్నట్లు గుర్తించిన ప్రదేశాలలో 7.6 కోట్ల మందికి పైగా అమెరికన్ పౌరులు నివసిస్తున్నట్లు సమాచారం.

# ఆర్ఎంపీ వైద్యుల సమస్యలపై తులసిరెడ్డికి వినతి

### ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



**వేంపల్లె,జూలై02.అక్షర టైమ్స్:-** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ. ఆంజనేయులు మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. తులసిరెడ్డిని కోరారు. గురువారం ఆ సంఘం సభ్యులతో కలిసి ఆయనకు వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో అత్యవసర సమయాల్లోనూ పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రాథమిక వైద్య శిక్షణ (బేసిక్ మెడికల్ ట్రైనింగ్) అందించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కొత్త వైద్య నిబంధనల వల్ల జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ప్రత్యామ్నాయాలు కల్పించాలని కోరారు. వినతిపై స్పందించిన తులసిరెడ్డి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఖలీలుల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అమీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల జీఓ రద్దు చేయాలి

### స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ వినతిపత్రం




**నంద్యాల,జులై02.అక్షర టైమ్స్:-** నంద్యాలలో దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్లు ఇన్‌చార్జి రిజిస్ట్రార్ గోపాల్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు కోసం జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.396ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా నాయకులు రమేష్, ఫారుక్, మాలిక్, విశ్వనాథం, శివరాం మాట్లాడుతూ సేవా కేంద్రాల వల్ల ప్రజల ఆస్తుల భద్రతకు భంగం కలిగే అవకాశముందని, దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్ల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనల్లో భాగంగా నంద్యాల జిల్లాలోనూ శాంతియుత ఆందోళనలు ప్రారంభించినట్లు తెలిపారు. జీఓను రద్దు చేసి రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరణ చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్టాంప్ రైటర్లు, స్టాంపు వెండర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్‌ల ప్రారంభం

### ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎన్ఎండి ఫిరోజ్ పిలుపు



**నంద్యాల,జూలై02.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలోని 3 వ వార్డు నడిగడ్డ మరియు 25 వ వార్డు సాయిబాబా నగర్ ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీల ఆధ్వర్యంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్ఐఆర్) హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై, హెల్ప్ డెస్క్‌లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ "ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటిదని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే మంచి నాయకత్వాన్ని ఎన్నుకునే శక్తి ఓటుకు మాత్రమే ఉందని " అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ పేరును నమోదు చేసుకుని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా పట్టణ శివార్లలో నివసించే పేదలు, నిరక్షరాస్యులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు, వారికి తోడ్పాటును అందించేందుకు ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. వార్డు ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇక్బాల్, వేద సాయి, గోవింద నాయుడు, సుధాకర్, బాబా, అబ్దుల్ వారిష్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్

### జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ






**నంద్యాల,జులై02.అక్షర టైమ్స్:-** జిల్లాలో గుర్తింపు పొందిన జర్నలిస్టుల కుటుంబాల పిల్లలకు 2026--27 విద్యా సంవత్సరంలో ప్రైవేట్ అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాలు మేరకు నంద్యాల లోని శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ అమలు అమలు చేసిన సందర్భంగా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యా రంగంలో విశేష ఫలితాలు సాధిస్తున్న స్కూల్ యాజమాన్యానికి జర్నలిస్టులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 2025 పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో రెండో స్థానం సాధించిన విద్యార్థిని, అనంతరం ఇంటర్మీడియట్ ఫలితాల్లోనూ రాష్ట్ర రెండో స్థానం కైవసం చేసుకోవడం స్కూల్ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు శ్రీ లక్ష్మీ స్కూల్ లోనే చదివిన విద్యార్థిని ఈ ఘనత సాధించడం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు. విద్యార్థి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.